క్లుప్తంగా

సర్పంచ్‌కు ఆంధ్రయువ సేవా రత్న అవార్డు



శ్రీనివాసరావును సత్కరిస్తున్న మంత్రి విశ్వరూప్

అల్లవరం/అమలాపురం రూరల్: మానవత స్వచ్ఛంద సేవా సంస్థ ఆధ్వర్యంలో హ్యూమాన్ రైట్స్ అసోసియేషన్ ఉపాధ్యక్షుడు రాయుడు శ్రీరామచంద్రమూర్తి సిపార్సుతో హైకోర్టు న్యాయవాది ముషిని రామకృష్ణారావు చేతుల మీదుగా ఆంధ్రయువ సేవా రత్న అవార్డును ఎంట్రుకోన సర్పంచ్ తిక్కిరెడ్డి నాగ వెంకట శ్రీనివాసరావు బుధవారం అందుకున్నారు. అనంతరం అమలాపురంలో మంత్రి విశ్వరూప్‌ని ఆయన నివాసంలో అవార్డు గ్రహీత శ్రీనివాసరావు మర్యాద పూర్వకంగా కలిశారు. ఈ సందర్భంగా మంత్రి విశ్వరూప్ శ్రీనివాసరావుని శాలువాలతో సత్కరించారు. ఈ కార్యక్రమంలో ఏఎంసీ డైరెక్టర్ పాటి శ్రీరామ్, వాసర్ల శ్రీమన్నారాయణ, సర్పంచ్ చిరంజీవిరావు, శ్రీను, ప్రవీణ్ పాల్గొన్నారు.

నేడు వైఎస్సార్ ఆసరా సమావేశం

ఉప్పలగుప్తం: ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి ప్రతిష్టాత్మకంగా చేపట్టిన వైఎస్సార్ ఆసరా నాలుగో విడత కార్యక్రమం గొల్లవిల్లి జెడ్పీ ఉన్నత పాఠశాలలో గురువారం నిర్వహిస్తున్నట్టు ఎంపీడీవో కె.వెంకటేశ్వర ప్రసాద్ బుధవారం ఓ ప్రకటనలో తెలిపారు. ఈ సమావేశానికి ముఖ్య అతిథిగా రాష్ట్ర రవాణా శాఖ మంత్రి పినిపే విశ్వరూప్ పాల్గొని నమూనా చెక్కును ఆవిష్కరిస్తారని ఆయన పేర్కొన్నారు.

క్యాలెండర్ ఆవిష్కరణ



క్యాలెండర్‌ని ఆవిష్కరిస్తున్న ఎమ్మెల్సీ ఇజ్రాయిల్

అల్లవరం: ఎస్సీ వెల్ఫేర్ అసోసియేషన్ నూతన క్యాలెండర్‌ని ఎమ్మెల్సీ బొమ్మి ఇజ్రాయిల్ బుధవారం గోడిలోని ఆయన నివాసంలో ఆవిష్కరించారు. ఉద్యోగుల సంక్షేమ కోసం పాటుపడుతున్న ఎస్సీ వెల్ఫేర్ అసోసియేషన్ ప్రతినిధులను ఎమ్మెల్సీ ఇజ్రాయిల్ అభినందించారు. ఈ కార్యక్రమంలో ఉప్పే నరసింహరావు, లోవరాజు, రాజేష్, నకులరాజు, వెంకటేశ్వర రావు, ఆదినారాయణ, బేబీకుమారి, బాలకృష్ణ, రత్నంరాజు తదితరులు పాల్గొన్నారు.

ఇంటింటికీ ఇంటర్నెట్



ఇంటర్నెట్ ప్యాకేజీ కరపత్రాలను ఆవిష్కరిస్తున్న ఏపీ ఫైబర్ సంస్థ మేనేజర్లు

అమలాపురం రూరల్: ప్రభుత్వ ప్రారంభించిన ఇంటింటికీ ఇంటర్నెట్ కార్యక్రమంలో కేబుల్ ఆపరేటర్లందరూ భాగస్వాములు కావాలని ఏపీఎస్ఎఫ్ఎల్ సంస్థ మేనేజర్లు గౌతమ్, స్వామి, గోపి అన్నారు. అమలాపురం కొంకాపల్లి సతెమ్మ తల్లి ఆలయం వద్ద బుధవారం సమావేశం నిర్వహించారు. కేబుల్ వినియోగదారులకు ఇంటర్నెట్ ప్యాకేజీ రూ.190లకే ఏపీ ఫైబర్ సంస్థ అందిస్తోందన్నారు. ఇందు కోసం ప్రతి గ్రామ పంచాయతీలో ఆఫీస్ ఓఎల్‌టీలు ఏర్పాటు చేశారన్నారు. ప్రతి ఆపరేటర్ ఏపీఎస్ఎఫ్ఎల్ ఇంటర్నెట్ ప్యాకేజీలని వినియోగదారులకు తెలియజేసి, కనెక్షన్లు అందించాలని కోరారు. ఈ కార్యక్రమంలో అమలాపురం కేబుల్ ఆపరేటర్ల అసోసియేషన్ అధ్యక్షుడు పుల్లయ్య నాయుడు, కార్యదర్శి దూనబోయిన రవికుమార్, నియోజకవర్గ ఇన్‌చార్జి లంకలపల్లి తాతయ్య నాయుడు ఉమ్మడి జిల్లా కేబుల్ ఆపరేటర్ల సంఘం కార్యదర్శి లక్ష్మీప్రసాద్, రామారావు, బాబా శ్రీను, కొల్లు సత్తిబాబు ఆపరేటర్లు తదితరులు పాల్గొన్నారు.

అమలాపురం తాలూకా ఎస్సైగా శేఖర్‌బాబు



శేఖర్ బాబును అభినందిస్తున్న రమేష్ బాబు తదితరులు

అమలాపురం రూరల్: అమలాపురం తాలూకా ఎస్సైగా యాళ్ల శేఖర్‌బాబు బాధ్యతలు చేపట్టారు. ఇక్కడ ఎస్సైగా పనిచేసిన అందే పరదేశి అంగర పోలీస్ స్టేషన్‌కు బదిలీ అయ్యారు. విజయవాడ టూటౌన్ ఎస్సైగా పని చేసిన శేఖర్‌బాబు ఇక్కడకు వచ్చారు. జిల్లా ఎస్పీ శ్రీధర్, డీఎస్పీ అంబికా ప్రసాద్, రూరల్ సీఐ వీరబాబును శేఖర్‌బాబు మర్యాద పూర్వకంగా కలుసుకున్నారు. శేఖర్ బాబును రాష్ట్ర కర్ణ, కరికాల భక్త కార్పొరేషన్ డైరెక్టర్ కరెళ్ల రమేష్ బాబు, మండల కోఆప్షన్ సభ్యుడు మొసలి స్పర్జన్ రాజు కలిసి పుష్పగుచ్ఛంతో అభినందించారు.

అతివలకు ఆసరాగా..



ముమ్మిడివరం మండలంలో మహిళా సంఘాల సభ్యుల సమావేశం

- ప్రభుత్వ నాలుగో విడత ఆసరాతో రుణ విముక్తి
- మొత్తం రుణ మాఫీ రూ.155.97 కోట్లు
- ఆనందంలో డ్వాక్రా అక్కా చెల్లెమ్మలు

ముమ్మిడివరం: గత టీడీపీలో బ్యాంకుల్లో రుణగ్రస్తులుగా, డిఫాల్టర్లుగా మారిన డ్వాక్రా అక్క, చెల్లమ్మలకు సీఎం వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి అండగా నిలిచారు. 2014 ఎన్నికలకు ముందు తాము అధికారంలోకి వస్తే స్వయం సహాయక సంఘాల రుణాలన్నీ మాఫీ చేస్తామని ప్రకటించిన చంద్రబాబు అధికారం చేపట్టిన తర్వాత నయా పైసా రుణం కూడా మాఫీ చేయలేదు. చంద్రబాబు మాటలు నమ్మి బ్యాంకు రుణాలు చెల్లించకపోవడంతో పొదుపు సంఘాలన్నీ నిర్వీర్యమయ్యాయి. బ్యాంకర్ల నోటీసులు ఒత్తిళ్లు తాళలేకపోయారు. పెద్ద మొత్తాలను ఒక్కసారిగా చెల్లించలేక డిఫాల్టర్లుగా మారి తల దించుకోవాల్సి వచ్చింది. మరి కొందరు ఉన్న బంగారు నగలు తాకట్టు పెట్టి మరీ రుణాలు చెల్లించారు.

2019లో ముఖ్యమంత్రిగా వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి బాధ్యతలు స్వీకరించిన తర్వాత అక్క, చెల్లెమ్మలకు అండగా నిలిచారు. నిర్వీర్య దశకు చేరుకున్న డ్వాక్రా సంఘాలకు పూర్వ వైభవం కల్పించేందుకు వైఎస్సార్ ఆసరా పేరుతో పథకాన్ని అమలు చేశారు. 2019 ఏప్రిల్ 11 నాటికి తీసుకున్న బ్యాంకు లింకేజీ రుణాలన్నీ దశల వారీగా తిరిగి చెల్లిస్తానని ప్రకటించి గతేడాది మూడు విడతల్లో రుణ మొత్తాలను అందజేశారు. తాజాగా నాలుగో విడత రుణాల మొత్తం చెల్లించడంతో రూ.155,97 కోట్లకు మహిళలు రుణవిముక్తులయ్యారు.

ముమ్మిడివరం నియోజకవర్గంలో ఆసరా పథకం లబ్ధిదారులు, రుణాలు..

రుణమాఫీకి అర్హత సాధించిన సంఘాల		5430
సభ్యుల సంఖ్య		52,319
మండలం	నాలుగు విడతల్లో విడుదలైన రుణం	నాలుగో విడతలో విడుదలైన రుణం
ముమ్మిడివరం రూరల్	రూ. 28,26,91,416	రూ. 4.80 కోట్లు
ముమ్మిడివరం అర్బన్	రూ. 14,96,40,272	రూ. 3,74 కోట్లు
కాట్రేనికోన	రూ. 35,93,56,688	రూ. 8.99 కోట్లు
ఐ.పోలవరం	రూ. 34,13,59,320	రూ. 7.07 కోట్లు
తాళ్లరేవు	రూ. 42,66,91,448	రూ. 10.66 కోట్లు
మొత్తం	రూ.155,97,39,144	రూ. 35.26కోట్లు

అర్హులందరికీ సంక్షేమ పథకాలు



కాట్రేనికోన సమావేశంలో చెక్కును అందజేస్తున్న ఎమ్మెల్యే పొన్నాడ వెంకట సతీష్ కుమార్

కాట్రేనికోన: అర్హత ఉన్న ప్రతి ఇంటికీ ప్రభుత్వం సంక్షేమ పథకాలు అందిస్తోందని డాక్టర్ బీఆర్ అంబేడ్కర్ కోనసీమ జిల్లా అధ్యక్షుడు, టీటీడీ పాలక వర్గ సభ్యుడు, ముమ్మిడివరం ఎమ్మెల్యే పొన్నాడ వెంకటసతీష్ కుమార్ అభిప్రాయపడ్డారు. కాట్రేనికోనలో బుధవారం ఎంపీపీ పాలెపు లక్ష్మి అధ్యక్షతన జరిగిన ఆసరా లబ్ధిదారుల సమావేశానికి ఎమ్మెల్యే ముఖ్య అతిథిగా హాజరై మాట్లాడారు. ప్రభుత్వం అమలు చేస్తున్న సంక్షేమ పథకాలను లబ్ధిదారులకు నేరుగా అందుతున్నాయన్నారు. సీఎం జగన్‌మోహన్‌రెడ్డి మహిళలకు పెద్దపీట వేశారన్నారు. మండలంలో 1347 గ్రామ సంఘాల్లో 13,470 మంది మహిళలకు రూ.8,99,40,082లు 4వ విడత ఆసరా రుణ మాఫీ చేశామన్నారు. మండలంలో 1351 గ్రామ సంఘాలలకు నాలుగు విడతలు కలిపి రూ.35,94,91,037 రుణ మాఫీ జరిగిందన్నారు. ఈ కార్యక్రమంలో ముమ్మిడివరం మార్కెటింగ్ కమిటీ చైర్మన్ కుడిపూడి శివన్నారాయణ, ఈస్టర్న్ డెల్టా చైర్మన్ ఏడిది చక్రపాణీరావు, జెడ్పీటీసీ నేల కిషోర్, నాయకులు నడింపల్లి సూరిబాబు, పాలెపు ధర్మారావు,నల్లా నరసింహమూర్తి, సంసాని నాగేశ్వరరావు, నాతి సత్యనారాయణ, గంటి వెంకట సుధాకర్, కాశి హనుమంతరావు, ఏడిది సుబ్బు, కాటం సత్తిరాజు, సానబోయిన యేసుబాబు, విత్తనాల శ్రీను, శ్రీదేవి, మోకా చంద్ర నాగరత్నం, నల్లా బేబి జానకి తదితరులు పాల్గొన్నారు.

మొత్తం నగదు జమ

నాలుగు విడతల్లో మొత్తం రూ.508.7కోట్ల రుణ మాఫీ సొమ్మును లబ్ధిదారుల బ్యాంకు ఖాతాల్లోకి ప్రభుత్వం జమ చేసింది. శుక్రవారం లాంచనంగా ఎమ్మెల్యే పొన్నాడ వెంకట సతీష్‌కుమార్ పథకాన్ని ప్రారంభిస్తారు. ప్రభుత్వం ఇచ్చిన హామీ మేరకు లబ్ధిదారుల మొత్తం రుణం మాఫీ చేశారు.

– ప్రసాద్, డ్వాక్రా ఏపీఎం, ముమ్మిడివరం

రుణ విముక్తి

నేను శ్రీదుర్గా మహిళా సంఘంలో సభ్యురాలిగా ఉన్నా.. మా సంఘానికి రూ.5 లక్షల రుణం ఉంది. ఇప్పటికే మూడు విడతల్లో నాకు రూ.4,200 చొప్పున ఆసరా పథకంలో మా ఖాతాలో జగనన్న ప్రభుత్వం జమ చేసింది. నాలుగో విడత మొత్తాన్ని బ్యాంకులో జమైంది. జగనన్న తీసుకున్న ఈ నిర్ణయంతో మా కుటుంబం ఆర్థికంగా నిలదొక్కుంది.

– రెడ్డి భాగ్యలక్ష్మి, లబ్ధిదారు, గాడిలంక

మహిళల ఆర్థికాభివృద్ధే జగన్ ధ్యేయం

- మంత్రి పినిపే విశ్వరూప్
- పొదుపు సంఘాల సభ్యులకు రుణమాఫీ నమూనా చెక్కు అందజేత



పొదుపు సంఘాలకు రుణ మాఫీ నమూన చెక్కు అందజేస్తున్న మంత్రి విశ్వరూప్, ఎమ్మెల్సీ బొమ్మి ఇజ్రాయిల్ తదితరులు

అమలాపురం రూరల్: మహిళల ఆర్థికాభివృద్ధి ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి ధ్యేయమని రాష్ట్ర రవాణా శాఖ మంత్రి పినిపే విశ్వరూప్ అన్నారు. బుధవారం మండలంలోని లబ్ధిదారులతో జీఎంసీ బాలయోగి క్రీడా ప్రాంగణంలో ఏర్పాటు చేసిన కార్యక్రమలంలో పొదుపు సంఘాల అక్కా చెల్లెళ్లకు చెక్కుల పంపిణీ మంత్రి చేతులమీదుగా జరిగింది. ఈ సందర్భంగా సీఎం జగన్ మోహన్‌రెడ్డి చిత్రపటానికి మంత్రి విశ్వరూప్, మహళలతో కలిసి క్షీరాభిషేకం చేశారు. మంత్రి మాట్లాడుతూ రాష్ట్రవ్యాప్తంగా 7,98,395 పొదుపు సంఘాలు ఉన్నాయన్నారు. వీటిలో 77,94,169 మంది సభ్యులుగా ఉన్నారన్నారు. అమలాపురం రూరల్ మండలంలో 1815 గ్రూపులు ఉండగా వాటిలో 17,554 మంది సభ్యులుగా ఉన్నారన్నారు. వీరికి నాలుగో విడతలో 16.33 కోట్లు రుణ మాఫీ విడుదలైందని తెలిపారు. ఎమ్మెల్సీ బొమ్మి ఇజ్రాయిల్, ఎంపీపీ కూడుపూడి భాగ్యలక్ష్మి, ఏఎంసీ చైర్మ దంగేటి డోలమణి, జెడ్పీటీసీ పందిరి హరి, రాష్ట్ర దృశ్యకళల చైర్‌పర్సన్ కుడిపూడి సత్య శైలజ, డాక్టర్ శ్రీకాంత్, డీఆర్‌డీఏ పీడీ శివశంకర్ ప్రసాద్, మండల పార్టీ అధ్యక్షుడు బొంతు గోవిందశెట్టి, మండల సర్పంచ్‌ల సమైఖ్య అధ్యక్షురాలు నక్కా అరుణకుమారి, స్వంచులు దాసరి అరుణ, రేలంగి దుర్గారావు, చెల్లిబోయిన నాని, పందిరి విజయ, ఏపీఎం రమణి, మహిళా పొదుపు సంఘాల సభ్యురాలు, ఎంపీటీసీ తదితరులు పాల్గొన్నారు.

అంబేడ్కర్ విగ్రహం ఏర్పాటు చరిత్రాత్మకం

- మండల పరిషత్ సర్వసభ్య సమావేశంలో ఎంపీపీ సునీత
- అభివృద్ధి పనులను వివరించిన అధికారులు



సమావేశంలో విద్యుత్ శాఖ ఏఈని ప్రశ్నిస్తున్న ఇంజరం ఎంపీటీసీ సభ్యురాలు కోరుకొండ కిరణ్‌కుమారి

తాళ్లరేవు: భారత రాజ్యాంగ నిర్మాత డాక్టర్ బీఆర్ అంబేడ్కర్ నిలువెత్తు విగ్రహాన్ని విజయవాడలో ఏర్పాటు చేయడం చరిత్రాత్మకమని ఎంపీపీ రాయుడు సునీత అన్నారు. బుధవారం స్థానిక మండల ప్రజా పరిషత్ కార్యాలయంలో ఎంపీపీ రాయుడు సునీత అధ్యక్షతన మండల పరిషత్ సర్వసభ్య సమావేశం జరిగింది. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ అంబేడ్కర్ అందరివాడని, ఆయన ఎత్తైన విగ్రహాన్ని సీఎం జగన్‌మోహన్‌రెడ్డి మన రాష్ట్రంలో ఏర్పాటు చేయడం అందరికీ గర్వకారణమన్నారు. ముమ్మిడివరం ఎమ్మెల్యే పొన్నాడ వెంకట సతీష్‌కుమార్ సహకారంతో మండలంలో ప్రభుత్వ కార్యక్రమాలన్ని సక్రమంగా నిర్వహిస్తున్నామన్నారు. జెడ్పీటీసీ సభ్యులు దొమ్మేటి శామ్యూల్ సాగర్ హాజరై మాట్లాడుతూ మండలంలో ప్రజా ప్రతినిధులు, అధికారులు సమన్వయంతో పని చేసి మండలాన్ని అన్ని రంగాలలో అభివృద్ధి చేస్తున్నారని అభినందించారు. ఎంపీడీఓ ఎం.అనుపమ మాట్లాడుతూ వై ఏపీ నీడ్స్ జగన్, ఆడుదాం ఆంధ్రా, వికసిత్ భారత్ తదితర కార్యక్రమాలను సమర్థవంతంగా నిర్వహించామన్నారు. సచివాలయ సిబ్బంది సమన్వయంతో పని చేయాలని కోరారు. వ్యవసాయశాఖ ఏఓ ఎస్.ప్రశాంతి మాట్లాడుతూ రబీ పంటకు సంబంధించి ఈక్రాప్ బుకింగ్‌ను ప్రారంభించామని ఫిబ్రవరి 15లోగా ప్రతి రైతు చేయించుకోవాలని తెలిపారు. ఎరువులు, పురుగుల మందులు రైతు భరోసా కేంద్రాలలో అందుబాటులో ఉంచామని అవసరమైన వారు సంప్రదించాలని కోరారు. ఈ సందర్భంగా పలువురు సభ్యులు పలు అంశాలను లేవనెత్తారు. ఇంజరం ఎంపీటీసీ సభ్యురాలు కోరుకొండ కిరణ్ కుమారి మాట్లాడుతూ పంచాయతీ పరిధిలో పలు విద్యుత్ కనెక్షన్లు నిరుపేదలు, మృతి చెందిన వారి పేర్ల మీద ఉన్నాయని, ప్రభుత్వ ఉద్యోగులు ఆయా కనెక్షన్లపై విద్యుత్‌ను వినియోగిస్తూ ప్రభుత్వ పథకాల లబ్ధిని పొందుతున్నారని అన్నారు. దీనిపై ఇంజరం సబ్‌స్టేషన్ ఏఈ సుబ్రహ్మణ్యం మాట్లాడుతూ మృతి చెందినవారి కుటుంబ సభ్యులు దరఖాస్తు చేసుకుంటే వారి పేరున మార్పు చేస్తామన్నారు. ప్రభుత్వం ద్వారా లబ్ధి పొందుతుంటే వారు ఎందుకు మార్చుకుంటారని ఎంపీటీసీ ప్రశ్నించారు. కోరంగి ఎంపీటీసీ సభ్యుడు పాలెపు పోసియ్య మాట్లాడుతూ మత్స్యశాఖ ద్వారా అందిస్తున్న పథకాలు పూర్తిస్థాయిలో పేదలకు అందడం లేదని, వాటిపై విస్తృత ప్రచారం చేయాలన్నారు. వైఎస్సార్ క్రాంతి పథం ఏపీఎం ఆర్.సన్యాసిరావు మాట్లాడుతూ వ్యవసాయ కుటుంబాలకు చెందిన రైతుల భార్యలకు ప్రత్యేక రైతు ఉత్పాదక సంఘాలు ఏర్పాటు చేసి వారికి కొన్ని సబ్సిడీ పథకాలు అందించనున్నట్టు తెలిపారు. ఈ సందర్భంగా మండల పరిషత్ కార్యాలయ ఏఓ చింతా మోహన్‌కృష్ణ అజెండాను ప్రవేశపెట్టారు. ఈ సమావేశంలో వైస్ ఎంపీపీ కొపనాతి లలిత, ఆర్ఐ సాయితేజ, ఎంపీటీసీ సభ్యులు పోతుల రత్నకుమారి, నందికోళ్ల శ్రీదేవి, రేకాది నరసింహమూర్తి, సర్పంచ్‌లు ముద్దన వెంకట శివరామ ప్రసాద్, పెయ్యల మంగేష్ తదితరులు పాల్గొన్నారు.

విద్యార్థులకు ట్యాబ్‌లు, స్టడీ మెటీరియల్ పంపిణీ



ఇందుపల్లిలో విద్యార్థులకు ట్యాబ్‌లు అందజేస్తున్న భాగ్యలక్ష్మి



విద్యార్థులకు ట్యాబ్‌లను అందిస్తున్న వెంకటరావు

అమలాపురం రూరల్: ఇందుపల్లి జిల్లా పరిషత్ హైస్కూల్ ఎనిమిదో తరగతి విద్యార్థులకు జగనన్న విద్యా కానుక పథకంలో భాగంగా బైజూస్ ట్యాబ్‌లను పంపిణీ చేశారు. బుధవారం ఎంపీపీ భాగ్యలక్ష్మి, జెడ్పీటీసీ సభ్యులు పందిరి శ్రీహరి, సర్పంచ్ చొల్లంగి శివాళి చేతుల మీదుగా అందజేశారు. 8, 10వ తరగతి విద్యార్థులకు విద్యా భారతి స్టడీ మెటీరియల్‌ను కూడా అందించారు. ప్రధానోపాధ్యాయులు వి.శ్రీనివాసరావు అధ్యక్షతన జరిగిన కార్యక్రమంలో వైస్ ఎంపీపీ పాలమూరి బాలకృష్ణ, ఎంపీటీసీ సభ్యులు కె.శ్రీరామచంద్రమూర్తి, మండల వైఎస్సార్ సీపీ అధ్యక్షుడు బొంతు గోవింద్ శెట్టి, కార్యదర్శి గోపాల్ రావు, బి.సర్వేశ్వరరావు తదితరులు పాల్గొన్నారు.

విద్యార్థులకు ట్యాబ్‌ల పంపిణీ

అల్లవరం: దేవగుప్తం ఉన్నత పాఠశాలలో హెచ్ఎం వేణుగోపాల్ అధ్యక్షతన బుధవారం జరిగిన కార్యక్రమంలో 45 మంది ఎనిమిదో తరగతి విద్యార్థులకు బైజూస్ ట్యాబ్‌లను సర్పంచుల సమాఖ్య అధ్యక్షులు సాధనాల వెంకటరావు అందించారు. ఈ కార్యక్రమంలో వైఎస్సార్ సీపీ గ్రామకమిటీ అధ్యక్షులు పెచ్చెట్టి వెంకటేశ్వరరావు, కుడపూడి సూర్యప్రకాష్, సాధనాల శ్రీను, ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

ఢిల్లీ గణతంత్ర వేడుకులకు ఆహ్వానం



డాక్టర్ బాలాజీ

అమలాపురం టౌన్: భారత దేశంలోని ఏపీఐ బల్క్ డ్రగ్ రంగంలో అత్యధిక పేటెంట్లు దాఖలు చేసిన అమలాపురానికి చెందిన హైదరాబాద్, విశాఖ పట్నం మెట్రో కెం కంపెనీల చైర్మన్ డాక్టర్ నందెపు బాలాజీకి న్యూఢిల్లీలో జరిగే గణతంత్ర వేడుకల్లో పాల్గొనే అవకాశం లభించింది. ఈ మేరకు భారత ప్రభుత్వం నుంచి ఆహ్వానాన్ని డాక్టర్ బాలాజీ అందుకున్నారు. ఆయనను కోనసీమ జేఏసీ చైర్మన్ వీఎస్ దివాకర్, కన్వీనర్ బందారు రామమోహనరావు అభినందించారు.

రైల్వేలైన్ సర్వే అడ్డగింపు



అధికారుతో మాట్లాడుతున్న గ్రామస్తులు

అమలాపురం రూరల్: తమ పంట పొలాల్లో నుంచి రైల్వే లైన్ నిర్మాణాన్ని చేపట్టొద్దంటూ కామనగరువు గ్రామస్తులు రైల్వేలైన్ సర్వే పనులను బుధవారం అడ్డుకున్నారు. ఇప్పటికే ఫ్లైఓవర్ నిర్మాణ పనులు చేపట్టారని దీనివల్ల నష్టపోయామని, ఇప్పుడు రైల్వే లైన్ పనులు చేయడానికి వీలు లేదని అన్నారు. తహసీల్దార్ పరమట శ్రీ పల్లవి, రైల్వే సంబంధిత అధికారులతో మాట్లాడారు. ఈ సమస్యను ఉన్నతాధికారుల దృష్టికి తీసుకెళ్తామని ఆమె తెలిపారు.

భర్త అదృశ్యంపై ఫిర్యాదు

అమలాపురం టౌన్: తన భర్త కనిపించడం లేదని పశ్చిమ గోదావరి జిల్లా తణుకు మండలం వేల్పూరుకు చెందిన ఆశపు లలిత అమలాపురం పట్టణ పోలీసులకు ఫిర్యాదు చేసింది. ఈ మేరకు పోలీసులు తెలిపిన వివరాల ప్రకారం ఆశపు లలితకు అమలాపురం 26వ వార్డులో పెంకిటిల్లు ఉంది. అందులో వరలక్ష్మి కుటుంబం అద్దెకు ఉంటోంది. ఆ అద్దె డబ్బులు వసూలు చేసుకొని తీసుకువస్తానని ఈనెల ఒకటో తేదీన తన భర్త అమలాపురం వచ్చారు. అద్దె డబ్బులు రాలేదని, తిరిగి వచ్చేస్తున్నానని ఫోన్ చేసి చెప్పారని, ఆ తర్వాత తన భర్త ఇంటికి రాలేదని, ఫోన్ స్విచ్ ఆఫ్ వచ్చిందని, తాను కంగారు పడి అమలాపురం వచ్చి పలు ప్రాంతాల్లో వెతికినా ఆయన ఆచూకీ లభించలేదని ఆమె ఫిర్యాదులో పేర్కొంది. దీంతో ఈనెల 11వ తేదీన అమలాపురం పోలీసు స్టేషన్‌లో తన భర్త ఆచూకీ కోసం లలిత ఫిర్యాదు చేసింది, దీనిపై కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నామని పట్టణ పోలీసులు తెలిపారు.

బాలికలు ఆత్మస్థైర్యాన్ని పెంచుకోవాలి

ఏఆర్ డీఎస్పీ విజయసారథి



విద్యార్థినులతో ఏఆర్ డీఎస్పీ విజయసారథి, పూర్వపు విద్యార్థులు

అమలాపురం టౌన్: ఆత్మ రక్షణ కోసం ఇప్పటి విద్యార్థినులు ఆత్మస్థైర్యాన్ని పెంపొందించుకోవాలని జిల్లా ఆర్మ్‌డ్ రిజర్వు (ఏఆర్) డీఎస్పీ పి.విజయసారథి పిలుపునిచ్చారు. స్థానిక జెడ్పీ బాలుర ఉన్నత పాఠశాలలో బుధవారం జరిగిన జాతీయ బాలికల దినోత్సవ కార్యక్రమానికి ఆయన ముఖ్య అతిథిగా పాల్గొని ప్రసంగించారు. ఈ పాఠశాలలో 1975లో చదివిన పూర్వపు విద్యార్థులు, స్థానిక వాకర్స్ క్లబ్ ఆధ్వర్యంలో జరిగిన ఈ కార్యక్రమంలో పదో తరగతి చదువుతున్న విద్యార్థినులకు స్టడీ మెటీరియల్, పరీక్ష అట్టలు, పెన్నులు, పుస్తకాలు పంపిణీ చేశారు. పాఠశాల ప్రధానోపాధ్యాయిని ఎస్.రాజరాజేశ్వరిని పూర్వపు విద్యార్థులు సత్కరించారు. వాకర్స్ ప్రతినిధులు, పూర్వపు విద్యార్థులు రంకిరెడ్డి కాశి, యర్రమిల్లి మూర్తి, లోకనాథ్, పి.భాస్కరరావు, వి.వెంకటేశ్వరరావు, వి.జగన్మోహన్, పి.రాజా, జి.త్రినాథ్ తదితరుల ఆధ్వర్యంలో ఈ కార్యక్రమం జరిగింది.

పేదల ఇంటి ముంగిటకు వైద్య సేవలు

- కమిషనర్ లోవరాజు
- నగర పంచాయతీలో వైద్య శిబిరం



సురక్ష క్యాంపులో మాట్లాడుతున్న కమిషనర్ లోవరాజు తదితరులు

ముమ్మిడివరం: ఇంటి ముంగిటకు వచ్చి వైద్య సేవలందిస్తున్న జగనన్న సురక్ష కార్యక్రమాన్ని ప్రతి ఒక్కరూ సద్వినియోగం చేసుకోవాలని నగర పంచాయతీ కమిషనర్ జి.లోవరాజు సూచించారు. ముమ్మిడివరం నగర పంచాయతీ 10, 17, 18 వార్డుల పరిధిలో బుధవారం జగనన్న ఆరోగ్య సురక్ష హెల్త్ క్యాంపు నిర్వహించారు. ఈ కార్యక్రమానికి కమిషనర్ లోవరాజు అధ్యక్షత వహించి మాట్లాడారు. అనంతరం వైద్యులు సుమారు 150 మందికి వివిధ రకాల వైద్య సేవలు అందించారు. అవసరమైన మేరకు ఇంటింటికీ వైద్యులు వెళ్లి ఈసీజీ, ఎక్స్‌రే పరీక్షలు చేశారు. ఈ కార్యక్రమంలో జెడ్పీటీసీ కుడిపూడి శంకరరావు, వైఎస్సార్ సీపీ నాయకులు రెడ్డి శివన్నారాయణ, రామాయణం రాంబాబు, కర్రి శ్రీను, వైద్యులు యోగితా లక్ష్మి, కేజీయా, మహేష్, వైద్య సిబ్బంది, సచివాలయ కన్వీనర్లు, సిబ్బంది, వలంటీర్లు పాల్గొన్నారు.

మడ అడవుల సంరక్షణ అందరి బాధ్యత



కోరంగి అభయారణ్యం వద్ద జరిగిన కార్యక్రమంలో పాల్గొన్న ఏపీఎన్‌జీసీ ప్రతినిధులు, విద్యార్థులు

తాళ్లరేవు: పర్యావరణ పరిరక్షణకు ఎంతగానో దోహదపడే మడ అడవుల సంరక్షణ అందరి బాధ్యత అని పక్షి శాస్త్రవేత్త కోక మృత్యుంజయరావు పిలుపునిచ్చారు. చిత్తడి నేలల సంరక్షణ అవగాహన కార్యక్రమాల్లో భాగంగా బుధవారం ఆంధ్రప్రదేశ్ నేషనల్ గ్రీన్‌కోర్, అటవీశాఖ, పాఠశాల విద్యాశాఖ ఆధ్వర్యంలో కోరింగా అభయారణ్యంలో ప్రత్యేక కార్యక్రమాన్ని నిర్వహించారు. సుమారు 8 పాఠశాలల నుంచి 186 మంది విద్యార్థులు పాల్గొన్నారు. ఈ కార్యక్రమానికి మృత్యుంజయరావు ముఖ్య అతిథిగా హాజరై మాట్లాడారు. మడ అడవులను పరిరక్షించుకోవాల్సిన బాధ్యత అందరిపై ఉందన్నారు. చిత్తడి నేలల ద్వారా భవిష్యత్తు తరాలకు నీరు అందించవచ్చన్నారు. విద్యార్థులకు చిత్తడి నేలలు, మడ అడవుల పరిరక్షణ ఆవశ్యకతను వివరించారు. అనంతరం విద్యార్థులకు చిత్తడి నేలలు సంరక్షణ అనే విషయంపై చిత్రలేఖన, క్విజ్ పోటీలను నిర్వహించారు. విజేతలకు బహుమతులు ప్రదానం చేశారు. ఏపీఎన్‌జీసీ జిల్లా కోఆర్డినేటర్ కేవీ మహేశ్వరరావు అధ్యక్షత వహించిన కార్యక్రమంలో ఫారెస్ట్ బీట్ ఆఫీసర్ కె.మహేష్, గ్రీన్‌కోర్ రాష్ట్ర ప్రాజెక్టు ఆఫీసర్ ఎం.గోవిందరావు, గ్రీన్‌కోర్ ప్రాంతీయ కోఆర్డినేటర్ కేసరి శ్రీనివాసరావు, అటవీశాఖ సిబ్బంది కె.భైరవమూర్తి, శ్రీను, సంధ్యారాణి, మంగరాజు, లత, వివిధ పాఠశాలల ఉపాధ్యాయులు, విద్యార్థులు పాల్గొన్నారు.

సమస్యలు పరిష్కరించాలని సర్ఫ్ ఉద్యోగుల వినతి



మంత్రి విశ్వరూప్‌నకు వినతిపత్రం అందిస్తున్న జిల్లా ఉద్యోగుల సమాఖ్య నాయకులు

అమలాపురం రూరల్: తమ సమస్యలు పరిష్కరించాలని కోరుతూ రాష్ట్ర వ్యాప్తంగా ఇందిర క్రాంతి పథకంలో పని చేస్తున్న సెర్ప్ ఉద్యోగులు ఆందోళన చేపట్టారు. ఈ మేరకు ఉద్యోగుల సమాఖ్య అంబేడ్కర్ కోనసీమ జిల్లా అధ్యక్షుడు డి.వరాలబాబు, కార్యదర్శి ముతాబత్తుల వెంకటేశ్వరరావు, పీవీవీ రమణ, కోశాధికారి ప్రసాద్ బుధవారం రాష్ట్ర రవాణాశాఖ మంత్రి పినిపే విశ్వరూప్‌ను భట్నవెల్లిలో మంత్రి క్యాంపు కార్యాలయంలో కలిసి వినతిపత్రం అందచేశారు. తమ సమస్యలను వెంటనే పరిష్కరించాలని కోరారు. దీనిపై మంత్రి స్పందిస్తూ ఈ సమస్యను సీఎం జగన్ మోహన్‌రెడ్డి దృష్టి తీసుకెళతానని హామీ ఇచ్చారు. అంతేకాకుండా ఈ సమస్యపై మంత్రి బొత్స సత్యనారాయణతో ఫోన్‌లో మాట్లాడి డిమాండ్ పరిష్కారానికి చర్యలు తీసుకోవాలని కోరారు. భూపతి వర్మ, ఎం.శామ్యూల్, రవిరాజా, కుమారి, అర్జున్, రమేష్ నాగవేణి, రమాకాంత్ తదితరులు మంత్రిని కలిసిన వారితో ఉన్నారు.

తైక్వాండోలో విద్యార్థుల ప్రతిభ



తైక్వాండోలో ప్రతిభ చూపిన విద్యార్థులు

అంబాజీపేట: జాతీయ స్థాయి తైక్వాండో పోటీల్లో అంబాజీపేట జెడ్పీ ఉన్నత పాఠశాలకు చెందిన ముగ్గురు విద్యార్థులు పలు విభాగాల్లో ప్రతిభ చాటారని కోనసీమ జిల్లా తైక్వాండో కార్యదర్శి పి.త్రిమూర్తులు బుధవారం తెలిపారు. రాజస్థాన్‌లోని సవాయ్ మాధోపూర్‌లో ఈ నెల 19 నుంచి 21 వరకు జరిగిన 40వ జాతీయ స్థాయి జూనియర్స్, సీనియర్స్ పోటీల్లో విద్యార్థులు సత్తా చాటారన్నారు. సీనియర్స్ ఫైట్ విభాగంలో కె.వైష్ణవి బంగారు పతకం సాధించింది. బీహెచ్ రమ్య వెండి పతకం సాధించింది. పాట్రన్‌లో పి.భార్గవిశ్రీకళ, కె.వైష్ణవి కాంస్య పతకాలు సాధించారు. విజేతల్ని జిల్లా క్రీడాభివృద్ధి అధికారి సురేష్‌కుమార్, హెచ్ఎం సాయిరామ్, ఉపాధ్యాయులు, పేరెంట్స్ కమిటీ, ప్రజా ప్రతినిధులు అభినందించారు.